# కథ మళ్ళీ మొదలయింది

యర్రంశెట్టి శాయి

పాండు ఇంట్లో నుంచి బయటికొచ్చాడు. మలక్ పేటరోడ్డుమీద లైట్లు దేదీప్యమానంగా వెలుగుతున్నాయ్. అది రాత్రిలాలేదు. పట్ట పగలులా ఉంది. ఇంకా నిద్రమత్తువదల్లే దతనికి.

మధ్యాహ్నం భోజనం చేసి పన్నెండు గంటలకు పడుకున్నాడు. తిరిగి లేచేసరికి రాత్రి ఎనిమిదయిపోయింది.

మెయిన్ రోడ్ మీద చౌరస్తాదగ్గరకొచ్చి నిలబడ్డాడతను

"నమస్తే అన్నా" పలుకరించాడు శంకర్.

"ఏం బిడ్డా! పైసలెన్నున్నయ్ జేబుల...." అడిగాడు పాండు.

"నలభయ్ పైసలున్నయ్ అన్న...."

"నీ యవ్వ—చల్!" విసుక్కున్నాడు పాండు.

శంకర్ బ్రతుకు జీవుడా అని అక్కడి నుంచి వెళ్ళిపోయాడు

పాండుకి నోరార్చుకుపోతోంది.

రోజూ సాయంత్రం ఏడయ్యేసరికల్లా గుడుంబా తాగాల్సిందే తను లేకపోతే పేగులు తెగిపోతున్నటు, నోరార్చుకుపోతున్నట్లూ-నానా బాధగా ఉంటుంది! ఎలక్షన్ల పుణ్యమా అని గత నాలుగు నెలలుగా తాగుడులో మునిగి తేలాడు తను. అప్పుడు సంపాదించిన డబ్బే రెండురోజులక్రితం వరకూ రోజూ కోడి కూరకూ. పీకలవరకూ తాగడానికే సరిపోయింది ఈ రెండు రోజుల్నుంచీ మళ్ళీ ఎలక్షన్ల ముందునాటి పరిస్థితి కొచ్చేశాడు. మళ్ళీ సరిగ్గా తిండీలేదు. తాగుడూలేదు. అది వరకయితే ఈ ఏరియాల్లోని దుకాణాల్లో తనే దాదాగిరీ చేసి డబ్బు వసూల్జేసుకునేవాడు. హాయిగా తిని తాగుతూండేవాడు. కానీఇప్పుడు రషీద్ దాదా రావడంతో తనకెవ్వరూ డబ్బివ్వడంలేదు.

రువాబుతో వసూలు చేద్దామంటే ఆ రషీద్ దాదా తనను పట్టుకుని ఉతికేస్తాడేమోనని భయం.

ఏం చేయడానికి తోచడంలేదు పాండుకి.

నోరార్చుకుపోవడం ఎక్కువయిపోయింది. అర్జంటుగా తాగాలి తను లేకపోతే బ్రతకడం కష్టం

కానీ తాగడానికి డబ్బులేదు తన దగ్గర.

ఏం చేయాలి? అత్యవసరంగా వంద రూపాయిలైనా ఉంటేగాని ఈ రాత్రి జల్సాగా గడవదు.

రోడ్డుమీద నడిచి వెళ్తొన్న ఇద్దరు స్త్రీలు కనిపించారు పాండుకి. వాళ్ళ మెడలో మెరుస్తున్న బంగారు గొలుసు అతని కళ్ళల్లో పడింది. చటుక్కున ఉపాయం తట్టిందతనికి.

ఆ ప్రక్కనే ఉన్న సైకిల్ షాపులో కిరాయి సైకిల్ తీసుకుని ఆ స్త్రీలు వెళ్ళినవేపే సైకిల్ తొక్కసాగాడు. వాళ్ళ దగ్గరకు చేరుకుని అటూ ఇటూ ఓసారి చూశాడు.

ఆ స్త్రీలు కేకలు వేసినా తనను వెంబడించి ఎదుర్కొగల మొగాడెవ్వడూ రోడ్డుమీద లేడన్న ధైర్యం వచ్చాక సైకిల్ ఆ స్త్రీల పక్కకు పోనిచ్చి ఆమె మెడమీద చేయివేసి మెరపులా గొలుసు గుంజుకుని సైకిల్ వేగంగా తొక్కుకుంటూ మూసీనది వేపు పారిపోయాడు

చాలా దూరం వరకూ ఆ స్త్రీ అరుపులు వినబడుతూనే ఉన్నాయ్.

"దొంగ! దొంగ! నా మెడలో గొలుసు తెంచుకుని పారిపోయాడు"

సైకిల్ వేగంగా తొక్కుతూ అంబర్ పేట చేరుకున్నాడు పాండు.

అప్పటికి బాగా ఆయాసం వచ్చేసిందతనికి. ఇంక తననెవ్వరూ పట్టుకోలేరు.

సైకిల్ దిగి నెమ్మదిగా నడిపించుకుని పోసాగాడు.

రాత్రి తొమ్మిది గంటలకల్లా అతని చేతికి రెండు వందల రూపాయలు వచ్చేశాయ్ పదకొండింటి వరకూ తాగుతూనే ఉన్నాడతను.

**ఆ స్త్రీలు కేకలువేసినా తనను వెంబడించి ఎదుర్కొగల మొగాడెవ్వడూ రోడ్డుమీద లేడన్న ధైర్యం వచ్చాక సైకిల్ ఆ స్త్రీల పక్కకుపోనిచ్చి ఆమె మెడమీద చేయివేసి మెరపులా గొలుసు గుంజుకుని సైకిల్ వేగంగా తొక్కుకుంటూ మూసీనది వేపు పారిపోయాడు ఆ ఆగంతకుడు**



ఆ తరువాత లేచి తూలుతూ మళ్ళీ మెయిన్ రోడ్ మీద కొచ్చేడు.

ఆడదానిమీద కోరిక రగులుకుందిప్పుడు అతనిలో. పుట్టిన కోరికలను తారాజువ్వలా పేల్చేస్తోంది కడుపులోని సరుకు.

పాండుదృష్టి అప్పుడే సినిమాలనుంచి ఇళ్ళకు చేరుకుంటున్న జనంమీద పడింది.

పద్నాలుగేళ్ళ చిన్నపిల్ల తన పక్కనున్న ముసలమ్మతో తాముచూసిన సినిమాలోని హాస్యసన్నివేశం మననం చేస్తూ నవ్వుతోంది.

ఆ పిల్లమీద పడింది పాండుచూపు.

ఆ దృష్టికి తెలిసిందల్లా ఒక్కటే! ఆ పిల్ల స్త్రీ జాతికి చెందింది. తను పురుషజాతికి చెందినవాడు.

ముసలమ్మా, ఆపిల్లా సందులోకి తిరిగారు

మరుక్షణం కిందకువంగి నాలుగు కంకర రాళ్ళు తీసుకుని సందులో వెలుగుతున్న వీధి లైటుకేసి చకచకా కొట్టాడతను. ఆఖరి రాయి తగిలింది.

ఆ సందంతా చీకటి అల్లుకుపోయింది.

పధాలుగేళ్ళపిల్ల "అమ్మో" అంటూ అరచి తనను బలంగా పట్టుకున్నపాండు చేతులనుంచి విడిపించుకోడానికి విశ్వ ప్రయత్నం చేయ సాగింది.

ముసలమ్మ తలకు తగిలిన దెబ్బకు కళ్ళు బైర్లు కమ్మి అక్కడే కుప్పగా నేలకూలి పోయింది.

నిర్మానుష్యంగా ఉన్నచోటకు ఆ పిల్లను ఎత్తుకెళ్ళి ఆమె నోట్టికడ్డుగా ఉంచిన రుమాలు తొలగించాడతను.

ఆ పిల్ల భయంతో వణికిపోతోంది.

"నన్నొదులన్నా...." వణుకుతున్న గొంతుతో అంది.

పాండు నవ్వాడు

"నీకేంగాదే పోరీ! మజాగుంటది...."

ఆమెమీద పడ్డాడతను

ఆ పిల్ల కెవ్వున కేకవేసి స్పృహతప్పింది.

ఆ తరువాతేం జరిగింది తెలీదు

మర్నాడు పాండు తనింట్లో నిద్రపోతూంటే పోలీసులొచ్చారు అతనింటికి

"ఏయ్! లెయ్‌రా! లెయ్...." అరిచాడు హెడ్‌కానిస్టేబుల్ నరసింహం

కాకీ బట్టలు చూసేసరికి నిద్రమత్తంతా వదలిపోయింది పాండుకి.

"నమస్తే సార్...."

"స్టేషన్‌కి నడుబే! లేయ్"

"నేనేం జేసినా సార్?"

"ఏయ్! నడుస్తావా లేదా?" కానిస్టేబుల్ లాఠీ పైకెత్తాడు.

"ఆగు. కోపమెందుకన్నా- వస్తున్న"

లేచి వారి వెనుక పోలీస్‌స్టేషన్‌కి నడిచాడతడు.

ఇనిస్పెక్టర్ అతనిని వేరే గదిలోకి తీసుకెళ్ళాడు.

"ఆ చిన్న పోరిని చెరిచింది నువ్వేకాదుర!" కోపంగా ఉరిమాడు.

"నీ కాల్ మొక్‌తా సార్! నాకు తెల్వది"

చెంప పగిలేట్టు కొట్టాడు ఇనిస్పెక్టర్

"నీకు తెలీదురా! రాస్కెల్"

గొడ్డుని కొట్టినట్లు కొట్టసాగాడతను.

పాండు వళ్ళంతా పచ్చి పుండులా అయిపోయింది.

"ఇంక కొట్టకు సార్! నీ కాల్ మొక్కుతా! నేనే జేసిన ఆ పని"

"మరి గొలుసు లాగేసింది కూడా నువ్వేనా?"

"అవ్ సార్! నేనే"

పోలీసులు పాండుని కోర్టులో నిలబెట్టారు.

పాండు జామీనుమీద బయటికొచ్చాడు. ఒక నియోజకవర్గం ఎమ్మెల్యే తనే జామీను ఏర్పాటు చేయించాడు.

"నీకెన్నిసార్లు మదద్ చేసినానన్నా నేను! ఇప్పుడు నన్ని కేస్‌కెళ్ళి ఛుటాయించన్న...." ఎమ్మెల్యేని బ్రతిమాలసాగాడు పాండు.

"అరే బేవకూఫ్! నీకేమైన దమాకుందా? చిన్న పోరీలను ఖరాబుచేస్తే కిరికిరి కాదుర! ఇగో. ఎప్పుడైనాగాని పోరీలను ఖరాబుగట్ల చేస్తి ఆళ్ళని కూడా ఆడే ఖతమ్ చేయాలి! నీపనయినాక ఆ పోరిని సంపిపారేస్తే ఈ కిరికిరే లేకపోతుండె గదవయ్యా" కోప్పడ్డాడు ఎమ్మెల్యే.

"గల్తి అయిపోయెన్నా! ఈసారి గట్లనే సేస్త!"

"నువ్వేం బుగులుపడకు. నేనుపోయి మినిష్టరుతాన మాట్లాడి ఇడిపేనికి కొషిష్‌జేస్త!" అంటూ అభయహస్తమిచ్చేడు ఎమ్మెల్యే.

అప్పటికప్పుడే మినిష్టరు ఇంటికి బయలేరేడు.

"ఆ పాండుగాన్ని ఎట్లయినగాని ఛుటాయించాలసార్! ఏ ఎలక్షనన్నగాని ఆడుపూర మదద్ చేస్తడు మనకి. కింద ఎలక్షన్లో మంతోరికిరి పెట్టుకున్న రాజనర్సింహను మర్డర్ చేసింది యాదుందా? గిదిగో– గీడితోనే చెయిపించినా ఆ పని నేను!"

మినిష్టర్‌కి వెంటనే పరిస్థితి అర్థమయింది.

తను నమ్మినబంటు పోలీసుల చేతిలో ఇరుక్కున్నాడు. ఆరునూరయినా నూరు ఆరయినా వాడిని విడిపించాలి.

వెంటనే తనకు పరిచయమున్న పోలీస్ అధికారికి ఫోన్‌చేశాడతను.

"సారీ సార్! ఈ రేప్ కేసుల గురించి అసలే న్యూస్ పేపర్ల న్యూసెన్స్ ఎక్కువగా ఉంది. ఇప్పుడు మనం ఏమీ చేయలేము...."

మినిష్టరు ఆలోచనలో పడ్డాడు.

హఠాత్తుగా ఓ ఆలోచన కలిగిందతనికి. ఎమ్మెల్యే భుజంమీద ఆనందంగాచరిచాడతను.

"నువ్వేం ఫికర్ చెయ్యకు. పాండుని జైలుకి పొమ్మను, నేను ఎట్లయినగాని ఆడిని జైలుకెళ్ళి ఛుటాయించేట్లుజేస్త. గిప్పుడే ఆపని చేస్తే మంచిగుండదు! సమజైనాది?"

ఎమ్మెల్యేకి అర్థం కాలేదు.

జైలుశిక్షపడి వాళ్ళని వదిలెయ్యడం ఎంత మినిష్టరయితే మాత్రం ఎలాసాధ్యమవుతుంది?

'ఏదో ఉపాయం ఉండే ఉంటుంది. లేకపోతే ఆయన అట్లా చెప్పడు.' పాండుకు ధైర్యం చెప్పాడు ఎమ్మెల్యే.

"నువ్వేం బుగులుపడకు! నేనున్న! నామీద భరోసుంచు. కొద్దిదినాలు జైల్లో కటాయించు. నిన్ను ఇడిపిస్త నేను! ఏమంటున్న?"

"మంచిదన్న! నువ్ ఇంత సెప్పినాక నాకేం బుగులు?" ఆనందంగా అన్నాడు పాండు.

పాండుకి పదేళ్ల జైలుశిక్ష పడింది.

జైలుకెళ్ళి రెండు నెలలయినా కాకమునుపే ఓరోజు జైలు తలుపులు తెరచుకున్నాయ్.



**ముష్టియుద్ధం**

"ఒరేయ్ శీనూ! భీముడు దుర్యోధనుడ్ని ముష్టియుద్ధంలోనే ఎందుకు ఓడించాడు?" అడిగారు తెలుగు మాస్టారు

"అపుడు కరాటే కంఫూ జూడో ఫైట్స్ లేవుకదండీ!" అన్నాడు శీను తెలివిగా

—వై. ఆంజనేయులు, (చేర్యాల)

అందరినీ బయటకు తీసుకొచ్చి అక్కడ ఏర్పాటుచేసినసభలో కూర్చోబెట్టారు పోలీసులు.

వేదికమీద మినిష్టరుగారు లేచి మాట్లాడారు.

"మన రాష్ట్ర అవతరణ దినం ఇది. ఈ శుభసందర్భంగా ఖైదీలందరినీ విడుదల చేయమని ప్రభుత్వం ఆదేశించింది. మీరంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం జేసుకుని ఇక ముందు ఆదర్శనీయమయిన జీవితం గడుపుతారని నా ఆకాంక్ష...."

పాండు బయట కొచ్చేసరికి ఎమ్మెల్యే కనిపించాడతనికి.

"నే జెప్పినా, లేదా? ఇడిపిస్తానన్నా ఇడిపించినా! ఇక పో" అన్నాడు ఎమ్మెల్యే విజయగర్వంగా.

పాండు ఇల్లుచేరుకుని కడుపునిండా అన్నం తిని నిద్రపోయాడు.

తిరిగి మెలకువ వచ్చేసరికి బాగా చీకటి పడిపోయింది.

ఇంట్లోనుంచి బయటికొచ్చాడతను.

మలక్‌పేట మెయిన్‌రోడ్డంతా విద్యుద్దీపాల కాంతితో పట్టపగలులా ఉంది.

మెయిన్‌రోడ్‌మీద చౌరస్తా దగ్గరకొచ్చి నిలబడ్డాడతను.

నోరార్చుకు పోతున్నట్లు, పేగులు వంకర్లు తిరిగి పోతున్నట్లూ అనిపించ సాగిందతనికి.

వెంటనే తాగుడుకావాలి తనకు

తాగకపోతే బ్రతకటం కష్టం.

కానీ మరి తాగడానికి డబ్బుల్లేవు.

రోడ్డుమీద అతని ముందునుంచీ వెళ్తోన్న ఓ యువతి మెడలో గొలుసు తళుక్కున మెరసిందతని కళ్ళల్లో.

వెంటనే సైకిల్‌షాపులో ఓ కిరాయిసైకిల్ తీసుకుని ఆమెను వెంబడించాడు.

కథ మళ్ళీమొదలయింది. ❋


సినీతారలు

శ్రీదేవి, సుజాత, జయసుధ, జయప్రదల ఫోటోల సెట్టు 5రూ. ఏయన్నార్, ఎన్టీఆర్, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజుల ఫోటోల సెట్టు 6రూ. తెలుగు, హిందీతారల అడ్రసులు (ఫోనునంబర్లతో సహా) గల పుస్తకం 2రూ. ఎం.ఓ. చేయండి!

వై.కె.మూర్తి

దాసరివారివీధి, విజయవాడ-2.